ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 201 | పేజీలు: 5 | వెల: రూ.3/- | బుధవారం 28 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



టెక్నాలజీలో... గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతున్న భారత్

ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)

ప్రధాని మోదీ దిల్లీలోని భారత్ మండపం వేదికగా 'ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో సరికొత్త ఆలోచనలు, అపారమైన ఆత్మవిశ్వాసంతో భారత్ ముందడుగు వేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దిల్లీలోని భారత్ మండపం వేదికగా 'ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ను ఆయన ప్రారంభించారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా కొత్త సాంకేతికతను సృష్టించడమే కాకుండా, ప్రపంచానికి దిశానిర్దేశం చేసే స్థాయికి భారత్ ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. కీలకమైన టెక్నాలజీల్లో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. నేడు వివిధ రంగాల్లో భారత్ సాధిస్తున్న విజయాలు అపూర్వమన్న మోదీ, మేడ్ ఇన్ ఇండియా చిప్స్ మొదటి షిప్‌మెంట్లు ఇప్పటికే ప్రపంచ దేశాలకు చేరుకుంటున్నాయని గుర్తుచేశారు.'భారతదేశంలో తయారైన చిప్స్ మొదటి షిప్మెంట్లు ఇప్పుడు ప్రపంచానికి చేరుకోవడం ప్రారంభించాయి. బ్యాటరీ నిల్వల విషయంలో కూడా, మన దేశంలో దొరికే ముడి పదార్థాలపై ఆధారపడేలా కెపాసిటీని నిర్మించేందుకు మేం పని చేస్తున్నాం. అణు రంగం నుంచి అంతరిక్షం వరకు, ఏఐ నుంచి సెమీ కండక్టర్ల వరకు – ఈ అన్ని రంగాలకు భిన్నమైన అవసరాలు ఉన్నాయి. కానీ వీటన్నిటికీ ఒకే సందేశం ఉంది. భారతీయ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు

..మిగతా 2లో

తెలంగాణ కరవు మండలాలను
ప్రకటించిన ప్రభుత్వం

రాష్ట్రంలో 31 జిల్లాల్లో 365 కరవు ప్రభావిత మండలాలు

ఇందులో 111 మండలాల్లో తీవ్రమైన, 254 మోస్తరు ప్రభావం



హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)

తెలంగాణలో కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో 31 జిల్లాల్లో 365 కరవు ప్రభావిత మండలాలుగా గుర్తించింది. ఇందులో 111 మండలాల్లో తీవ్రమైన, 254 మోస్తరు ప్రభావం ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. కరవు మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్లను సర్కార్ ఆదేశించింది. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో అల్లాడుతున్న రైతులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలోని 365 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా అధికారికంగా ప్రకటిస్తూ రెవెన్యూ (విపత్తుల నిర్వహణ) శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జీవో ఎంఎస్ నెం.03 ఉత్తర్వులు జారీ చేశారు.

శాస్త్రీయ అధ్యయనం, రిమోట్ సెన్సింగ్ డేటా, క్షేత్రస్థాయి పరిశీలనల అనంతరం కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు ఈ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ కరువు ప్రకటన గెజిట్‌లో ప్రచురితమైన తేదీ నుంచి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కరువు తీవ్రత ఇలా..

ప్రభుత్వం ప్రకటించిన మొత్తం 365 మండలాల్లో కరువు తీవ్రతను రెండు విభాగాలుగా

..మిగతా 2లో



ఏపీపై 'అర్నబ్' పంజా



కోస్తాంధ్రలో భారీ వర్షాలు.. ప్రచండ గాలులు

విశాఖలో 19.2 సెం.మీ. వర్షపాతం

మంగళవారం రాత్రి 8.30 గంటలకు తీరాన్ని తాకిన అతి తీవ్ర తుపాను

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి... నేడు యానాం వద్ద తీరం దాటే అవకాశం

విశాఖపట్నం, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)

విశాఖపట్నం, అమరావతి: అతి తీవ్ర తుపాను 'అర్నబ్' కోస్తాంధ్రను వణికించింది. మంగళవారం వీచిన ప్రచండ గాలులకు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలుచోట్ల హోర్డింగులపై ఫ్లెక్సీలు ఎగిరిపోయాయి. అత్యంత భారీవర్షాలకు లోతట్టుప్రాంతాలు జలమయమయ్యాయి. తుపాను తీవ్రతకు బంగాళాఖాతం అల్లకల్లోలంగా మారింది. తీరప్రాంతాల్లో అలలు భారీగా ఎగిసిపడ్డాయి. పలుచోట్ల సముద్రం ముందుకొచ్చింది. మంగళవారం తెల్లవారుజాము నుంచే ఈదురుగాలులతో కూడిన వర్షం ప్రారంభమైంది. మధ్యాహ్నానికి గాలివాన ఉధృతం కావటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. విశాఖ, విజయనగరం,

..మిగతా 2లో



శాంతిభద్రతలు, దర్యాప్తు
విభజనకు శ్రీకారం

గోల్కొండ జోన్‌లో జోనల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ ప్రారంభం

పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన హైదరాబాద్ సీపీ సజ్జనార్

హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల దర్యాప్తు విధులను వేర్వేరు చేయడంలో భాగంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ కీలక ముందడుగు వేసింది. సంక్లిష్టమైన, తీవ్రమైన నేరాల దర్యాప్తు కోసం ప్రత్యేకంగా 'జోనల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్'ను అందుబాటులోకి తెచ్చింది. పైలట్ ప్రాజెక్టుగా గోల్కొండ జోన్‌లో ఏర్పాటు చేసిన ఈ విభాగాన్ని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ మంగళవారం మొహిదీపట్నంలోని గోల్కొండ జోన్ డీసీపీ కార్యాలయ ప్రాంగణంలో ప్రారంభించారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్లలో శాంతిభద్రతల

..మిగతా 2లో

కేటీఆర్, హరీశ్ రావు
భ్రమల్లో ఉన్నారు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుస్తుందని

మహేశ్ గౌడ్ ధీమా

తెలంగాణలో బీజేపీ పని అయిపోయిందని వ్యాఖ్య

ఆలోచన లేకుండా అప్పులు చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని ముంచారని ఆరోపణ

2




ఇన్నేళ్లు 'నా స్టోరీ' వాళ్లు చెప్పారు...
ఇక నావంతు: సోనియా

దశాబ్దాలుగా నిందలు మోసాను... అవన్నీ వాస్తవం కాదు

ప్రధానిగా రాజీవ్ గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాలన్న సోనియా

తన ఆత్మ కథతో పలు సంచలనాలు ఖాయం



న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)

తన భర్త రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి కావడాన్ని పూర్తిగా వ్యతిరేకించానని సోనియా గాంధీ తెలిపారు. తన ఆత్మకథ 'బిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్'కు సంబంధించి సోషల్ మీడియాలో మరో వీడియో పోస్టు చేశారు. దశాబ్దాలుగా తన గురించి ఇతరులు అనేక విషయాలు చెప్పేవారని, ఇప్పుడు తన వంతు వచ్చిందన్నారు. ఈ పుస్తకం విడుదలైన తర్వాత కొన్ని నాటకీయ పరిణామాలు జరగడం ఖాయమన్నారు.

మా ప్రేమ ప్రయాణం మొదలైంది.. 'ఎక్స్'లో సోనియా తొలిపోస్ట్

"నా గురించి అనేక వార్తలు వచ్చాయి. కానీ, వాటిలో చాలా వరకు అవాస్తవాలు, కల్పితాలే. మరికొన్ని అతిశయోక్తిగా అనిపించాయి. అందుకే స్వయంగా వాస్తవాలను చెప్పాలనుకున్నా. ఇది నా కథ. ప్రజలకు

..మిగతా 2లో

కేటీఆర్ పాస్‌పోర్ట్ విషయంలో
వైఖరేంటో చెప్పండి

ఏసీబీకి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

2



ఏపీపై 'అర్నబ్' పంజా

మొదటి పేజీ తరువాయి...



శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో అతి భారీవర్షం కురిసింది. రాత్రి 10 గంటల వరకు అత్యధికంగా విశాఖలో 192.89 మి.మీ., విజయనగరం జిల్లా కొత్తవలసలో 162.75 మి.మీ వర్షపాతం నమోదైంది. తుపాను తీవ్రతకు 63 రైళ్లు రద్దవగా 15 రైళ్లను రీషెడ్యూల్ చేశారు. విశాఖ జిల్లాలో 160 ఆర్టీసీ సర్వీసులను రద్దు చేశారు. తుపాను తీవ్రత మరింత పెరగటంతో మంగళవారం రాత్రి నుంచి విశాఖతోపాటు పలు జిల్లాల్లో రాత్రి ప్రయాణాలపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది.

150 కి.మీ. వేగంతో ఈదురుగాలులు

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అతి తీవ్ర తుపాను గంటలకు 20 కిలోమీటర్ల వేగంతో వాయవ్య దిశగా కదిలింది. మంగళవారం సాయంత్రానికి విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా 170 కి.మీ., కాకినాడకు తూర్పు ఆగ్నేయంగా 180, మచిలీపట్నానికి 270, బాపట్లకు 350 కి.మీ. దూరంలో ఉంది. వాయవ్య దిశగా కదులుతూ రాత్రి 8.30 గంటలకు భూభాగాన్ని (బాహ్యవలయం) తాకింది. అర్ధరాత్రి దాటిన తరువాత 2 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల మధ్య యానాం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ సమయంలో 125-135 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. గరిష్ఠంగా 150 కి.మీ. వేగంతో వీచే అవకాశముందని చెప్పింది. విశాఖ-బాపట్ల మధ్య తుపాను అత్యంత తీవ్ర ప్రభావం చూపవచ్చని తెలిపింది.

ఈ జిల్లాలపై ప్రభావం..

కోస్తాంధ్రలోని అన్ని ప్రాంతాల్లో బుధవారం 7- 20 సెం.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చు.

అతి తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో కాకినాడ-యానాం మధ్య అలలు 1.5-2.5 మీటర్ల ఎత్తులో ఎగిసిపడవచ్చని వాతావరణశాఖ తెలిపింది. కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చే అవకాశముందని పేర్కొంది.

కూలిన చెట్లు.. నిలిచిన విద్యుత్తు సరఫరా

తుపాను ప్రభావానికి విశాఖలోని సముద్రం చాలా ముందుకొచ్చింది. ఈదురుగాలులతో నగరంలోని పలుచోట్ల చెట్లు నేలకూలాయి. మంగళవారం ఉదయం ప్రారంభమైన జోరువానకు లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ఉదయం నుంచి నగరమంతటా విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. పలు కాలనీల్లో చెట్లు నేలకూలటంతో వాహనాలు దెబ్బతిన్నాయి. పాత డెయిరీఫారం సిగ్నల్ పాయింట్ వద్ద వెళ్తున్న కారుపై సిగ్నల్ స్తంభం పడింది.

శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. శ్రీకాకుళం నగరంతోపాటు పలుచోట్ల రహదారులు జలమయమయ్యాయి. సాయంత్రం నుంచి భారీగా ఈదురుగాలులు వీచాయి. సముద్రం అల్లకల్లోలంగా మారింది. బూర్జ మండలంలోని నాగావళి నదీతీర గ్రామస్థులను బస్సుల్లో పునరావాస కేంద్రాలకు తరలించారు. కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారిపై రాకపోకలు స్తంభించాయి.అర్నబ్ తుపాను ధాటికి కాకినాడ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని తీర ప్రాంతాలు వణికిపోతున్నాయి. మంగళవారం ఉదయం చిరు జల్లులతో మొదలైన తుపాను రాత్రయ్యేసరికి భీకర గాలులతో కుండపోత వర్షాన్ని కురిపించింది. జనజీవనం స్తంభించిపోయింది. సముద్ర తీరంలో 5 నుంచి 8 మీటర్ల ఎత్తున అలలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఆ ధాటికి ఉప్పాడ సమీపంలోని కొత్తపట్నం వద్ద బండరాళ్లతో నిర్మించిన రక్షణ గోడ ఛిద్రమైంది. కెరటాల ఉద్ధృతికి రోడ్డుపై ప్రయాణిస్తున్న పలువురు బైకర్లు బోల్తాపడ్డారు. ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. కాకినాడకు 12 కి.మీ. దూరంలో ఉన్న కొమరగిరి జగనన్న లేఅవుట్‌ను సముద్రం నీరు చుట్టుముట్టింది. విశాఖలోని మంగళంపాలెంలో విద్యుత్ తీగలు తెగిపడి అమరపిని దేముడు (65) విద్యుదాఘాదానికి గురై మృతిచెందారు.

తెలంగాణ కరవు మండలాలను

ప్రకటించిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

విభజించారు.


తీవ్ర కరువు : 111 మండలాలు

మధ్యస్థ కరువు: 254 మండలాలు

అవసరమైతే పరిస్థితులను బట్టి భవిష్యత్తులో అనుబంధ నోటిఫికేషన్ ద్వారా మరికొన్ని మండలాలను కూడా ఈ జాబితాలో చేర్చే అవకాశముందని ప్రభుత్వం తెలిపింది. పురపాలక, పట్టణ ప్రాంతాలను వ్యవసాయ కరువు నుంచి మినహాయించినప్పటికీ.. తాగునీటి సరఫరా అవసరాల పరంగా వాటిని కూడా కరువు ప్రాంతాలతో సమానంగా పరిగణిస్తారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. భారీగా తగ్గిన వరి సాగు

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపడంతో పాటు, బంగాళాఖాతంలో అల్పపీడనాలు



బలహీనపడటమే ప్రస్తుత సంక్షోభానికి ప్రధాన కారణమని నివేదిక స్పష్టం చేసింది.జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 740.6 మి.మీ కాగా, కేవలం 615.5 మి.మీ మాత్రమే నమోదైంది (17% లోటు).రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో 18 జిల్లాలు వర్షాభావ లోటును ఎదుర్కొన్నాయి.ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం 139.28 లక్షల ఎకరాల నుంచి 126.06 లక్షల ఎకరాలకు పడిపోయింది.ప్రత్యేకించి వరి సాగు విస్తీర్ణం ఏకంగా 18 శాతం తగ్గింది (గతంలో 69.19 లక్షల ఎకరాల నుంచి 57.00 లక్షల ఎకరాలకు పడిపోయింది).ప్రధాన, మధ్యతరహా ప్రాజెక్టుల్లో మొత్తం 585 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం కేవలం 179.63 టీఎంసీల నీటి నిల్వలు మాత్రమే ఉండటం ఆందోళన కలిగిస్తోంది.



కేటీఆర్ పాస్‌పోర్ట్ విషయంలో

వైఖరేంటో చెప్పండి

హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)

ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేటీఆర్ పాస్‌పోర్ట్ విషయంలో వైఖరేంటో చెప్పాలని ఏసీబీకి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా ఈ రేస్ కేసులో రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీస్ నుంచి కేటీఆర్‌కు నోటీస్ అందింది.లేఖతో పాస్ పోర్ట్ అఎజూశీబఅఎపై క్రా అధికారులు నోటీస్ ఇచ్చారు. రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీస్ జారీ చేసిన నోటీసుపై హైకోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. స్టేటస్ కో ఇస్తూ కోర్ట్ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రతివాదులు అందరికీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 6 వాయిదా వేసింది. కేటీఆర్ పాస్ పోర్టును ఎందుకు జప్తు చేయకూడదో వివరించాలని కోరుతూ రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీస్ సెప్టెంబర్ 28న కేటీఆర్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటీసును సవాల్ చేస్తూ కేటీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పాస్ పోర్ట్ అథారిటీ చర్యలు చట్ట విరుద్ధంగా ఉన్నాయని, ఏకపక్షంగా.. పక్షపాత ధోరణిలో ఉన్నాయని.. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19, 21 కింద తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా ఉన్నాయని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రతివాదులుగా కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి, ఏసీబీ డైరెక్టర్ జనరల్‌ను చేర్చారు.

శాంతిభద్రతలు, దర్యాప్తు

విభజనకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...

పరిరక్షణతో పాటు నేరాల దర్యాప్తు బాధ్యతలను ఒకే సిబ్బంది నిర్వహిస్తున్నారు. బందోబస్తులు, రోజువారీ విధుల ఒత్తిడి కారణంగా కీలక కేసుల దర్యాప్తుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించడం కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో తీవ్రమైన కేసుల విచారణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

15 మందితో ప్రత్యేక బృందం

గోల్కొండ జోన్ పరిధిలోని కీలక కేసులపై నాణ్యమైన దర్యాప్తు చేపట్టేందుకు ఇద్దరు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్లు, ఒక ఎస్సై, ఒక హెడ్ కానిస్టేబుల్, 10 మంది కానిస్టేబుళ్లతో ఈ విభాగాన్ని ఏర్పాటు చేశారు. హెల్త్, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్, న్యాయ తదితర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయనున్నారు. సకాలంలో చార్జిషీట్లు దాఖలు చేసి, నిందితులకు న్యాయస్థానాల్లో చట్టప్రకారం శిక్షలు పడేలా ఈ బృందం పనిచేయనుంది.

దర్యాప్తుపైనే ప్రత్యేక దృష్టి

ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. బాధితులకు సకాలంలో పూర్తిస్థాయిలో న్యాయం జరిగినప్పుడే పోలీసింగ్ వ్యవస్థకు అసలైన సార్థకత చేకూరుతుందన్నారు. బందోబస్తులు, రోజువారీ విధుల ప్రభావం కేసుల విచారణపై పడకూడదనే లక్ష్యంతోనే ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు మొదలుకుని న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేసే వరకు ఈ బృందం కేసు పరిష్కారంపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తుందన్నారు. ఆధునిక శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేసినప్పుడే న్యాయస్థానాల్లో నేర నిరూపణ సాధ్యమై దోషులకు శిక్షలు పడతాయని పేర్కొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టి సారించేందుకు..

గతంలో ఏర్పాటు చేసిన ఇన్వెస్టిగేషన్ మానిటరింగ్ సెల్‌కు అనుసంధానంగా జోనల్ స్థాయిలో తీవ్రమైన కేసుల విచారణను పర్యవేక్షించేందుకు ఈ విభాగం తోడ్పడుతుందని చెప్పారు. దీనివల్ల పోలీస్ స్టేషన్ల సిబ్బందిపై దర్యాప్తు భారం తగ్గి, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. గోల్కొండ జోన్‌లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు ఫలితాల ఆధారంగా నగరంలోని మిగతా అన్ని జోన్లలోనూ జోనల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సీపీ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు సీపీ తఫ్సిర్ ఇక్బాల్, గోల్కొండ జోన్ డీసీపీ జే రాఘవేందర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



163వ 'ఎన్నీల ముచ్చట్లు' సాహిత్య కార్యక్రమ నిర్వహణ

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్27(ప్రభాత ఉదయం):

కరీంనగర్ నగరంలో దశాబ్దకాలంగా పున్నమి వెన్నెల సాక్షిగా వాడవాడలా కొనసాగుతున్న 'ఎన్నీల ముచ్చట్లు' సాహిత్య కార్యక్రమం అద్భుతమైన సాహితీ యాత్ర అని సాహితీవేత్త ఎర్రోజు వెంకటేశ్వర్లు అన్నారు. అణగారిన బహుజన కులాల వాదం నుంచి పెల్లుబుకుతున్న సాహిత్యంపై విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రచయితల వేదిక (తెరవే) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని విద్యాసంస్కార్ విద్యాలయంలో సోమవారం రాత్రి 163వ 'ఎన్నీల ముచ్చట్లు' సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెరవే జిల్లా అధ్యక్షుడు సీ.వీ. కుమార్, కార్యదర్శి దామరకుంట శంకరయ్య సమన్వయకర్తలుగా వ్యవహరించారు. పిన్నింటి నారాయణరెడ్డి ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చారు.కార్యక్రమం ప్రారంభంలో ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి కవులు, రచయితలు నివాళులర్పించారు. కొమురం భీమ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివాసీ యోధుడి చారిత్రక విశేషాలను ప్రముఖ కవి కరిపె రాజ్‌కుమార్ వివరించారు. ఈ సందర్భంగా పలువురు కవులు సమకాలీన సామాజిక అంశాలు, కరువు, జెన్-జీ తరం ఆలోచనలు, లోకం పోకడలపై తమ కవితలను ఆలపించారు. తమ రచనల ద్వారా సమాజంలోని విభిన్న సమస్యలను, ప్రజల అనుభవాలను కవిత్వ రూపంలో ఆవిష్కరించారు. కవితా పఠనాలతో కార్యక్రమం సాహిత్య సందడిని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గాజోజు నాగభూషణం, నడిమెట్ల రామయ్య, పీఎస్ రవీంద్ర, బుర్ర తిరుపతి, ఇటిక్యాల రాము, సిరిపురం వాణిశ్రీ, మమత వేణు, గుండు రమణయ్య, విలాసాగరం రవీందర్, నేరువట్ల చైతన్య, గాలిపెల్లి జగదీష్, రావుల శ్రీనివాసాచారి, తిరుక్కోవెల వెంకటరమణ, నసీరుద్దీన్, బాలసాని కొమురయ్య, డి. అఖిల్ కుమార్, కనకం శ్రీనివాస్, మర్రిపెల్లి మహేందర్, ఆర్.ఎల్. రెడ్డి, వాసాల వరప్రసాద్, విజయశ్రీ తదితర కవులు పాల్గొని తమ కవితలను వినిపించారు.

టెక్నాలజీలో... గ్లోబల్ లీడర్‌గా

ఎదుగుతున్న భారత్

మొదటి పేజీ తరువాయి...

వాటి శక్తిని, నమ్మకాన్ని పెంచుకుంటున్నాయి. పరిష్కారాలు, నైపుణ్యం అనే సామర్థ్యాలను కూడా భారతదేశం కలిగి ఉంది. మన దేశంలో ఏదైనా సమస్యకు పరిష్కారం లభిస్తే, అది ప్రపంచంలోని అనేక ఇతర దేశాల సమస్యలను పరిష్కరించగల మార్గాన్ని సృష్టిస్తుంది. మన డిజిటల్ టెక్, 5జీ సాంకేతికత దీనికి గొప్ప ఉదాహరణలు' అని ప్రధాని మోదీ తెలిపారు.

కేటీఆర్, హరీశ్ రావు

భ్రమల్లో ఉన్నారు

హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని, క్షేత్రస్థాయి వాస్తవాలను వారు గ్రహించడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 90,000 ఉద్యోగాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు కాంగ్రెస్‌కే ఓటు వేస్తారని... క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని... దేశంలో ఎక్కడా లేనంతగా తమ పార్టీలో సమన్వయం ఉందని మహేశ్ గౌడ్ తెలిపారు. నవంబర్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ తర్వాత తమ ప్రత్యక్ష లక్ష్యం ఎన్నికలేనని స్పష్టం చేశారు.

రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని, ఆ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం ఉన్న 8 ఎంపీ సీట్లలో రెండు కూడా గెలవడం కష్టమేనని.. మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలవరని అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 శాతం సీట్లు తమకే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

'తుమ్మిడిహెట్టి అయ్యేది కాదు, పాయ్యేది కాదు.. శంకుస్థాపన చేస్తే రాజీనామా చేస్తా'.. బీజేపీ ఎమ్మెల్యే సంచలన ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)

తెలంగాణలో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు చుట్టూ రాజకీయ చర్చ మళ్లీ వేడెక్కింది. ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగితే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహారాష్ట్రతో చర్చలు జరుపుతూ బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. 148 మీటర్లకు బదులుగా 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణం, నీటి లభ్యత, ముంపు భూములు, రైతులకు పరిహారం, పర్యావరణ అనుమతులు వంటి అంశాలు కీలకంగా ఉన్నాయి. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ సర్కార్ ముందుకు సాగుతున్న వేళ బీజేపీ నేత, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఆయన సవాల్ విసిరారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఒక టీవీ ఛానల్ నిర్వహించిన చర్చలో పాల్గొన్న పైడి రాకేష్ రెడ్డి.. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కార్యరూపం దాల్చే అవకాశం లేదని తేల్చి చెప్పేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటనలు చేయడం, హడావుడి చేయడం తప్ప క్షేత్రస్థాయిలో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి స్పష్టత లేదని పైడి రాకేశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ఈ సంవత్సరం రూ. 130 కోట్లతో అభివృద్ధి పనులు

మిగిలి పోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో రాజేంద్రనగర్ లో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబరు 27 (ప్రభాత ఉదయం) :

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో 2026 – 27 ఆర్థిక సంవత్సరంలో రూ. 130 కోట్లతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు చాలా పనులు జరిగాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. వినాయక చవితి ఉత్సవాలు, దసరా పండుగ వేడుకలు, సర్ ప్రక్రియలతో కొంత మేరకు పనుల జాప్యం జరిగిందని, ఇకమీదట ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతగా జరిగేటట్లు చూడాలన్నారు. జోన్ పరిధిలో 368 పనులు ప్రారంభమైనాయని, మరో 605 పనులు ప్రారంభం కావాల్సి ఉందన్నారు. వాటిని త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతగా జరిగేటట్లు చూడాలన్నారు. పనుల విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. సమావేశంలో జోన్ ఎస్ ఈ నరేందర్ గౌడ్ తో పాటు ఈ ఈ ఈ లు, డీ ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి



సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఇంజనీరింగ్ విభాగం అధికారులు

ప్రజా సేవకునిగా.. అభివృద్ధికి వారధిగా..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్27(ప్రభాత ఉదయం):



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 9 వ డివిజన్ విద్యానగర్,లెనిన్ నగర్ లలో 8 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్లో రోడ్లతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని,జరిగే అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరిస్తూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.గత పాలకులు చేసిన నిర్లక్ష్యం వల్ల ఈరోజు గెలిపించినందుకు ప్రతి గల్లీలో ప్రతి పల్లెలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో పాటు పలు మంత్రుల సహకారంతో అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తున్న,తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి విషయం లో మొదటి స్థానంలో ఉండే విధంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రజా సేవకుడిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ రామగుండం నియోజవర్గ అభివృద్ధిని కృషి చేస్తానని ప్రజలందరూ సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ నగరం మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ ముస్తఫా,కార్పొరేటర్లు తాళ్లపల్లి యుగంధర్,గట్ల రమేష్,నెల కంటి రాము,దులికట్ట సతీష్, రాజిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.





కాటేదాన్‌లో కెమికల్ రీ సైక్లింగ్ బాటిల్స్ కంపెనీలో పేలుళ్లు

సాయి కృష్ణ, దిలీప్ అనే వ్యక్తులకు గాయాలు

ఒకరి పరిస్థితి విషమం..ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స...

రాజేంద్రనగర్, అక్టోబరు 27 (ప్రభాత ఉదయం) :

కాటేదాన్‌లోని కెమికల్ బాటిల్స్ రీ సైక్లింగ్ కంపెనీ లో మంగళవారం మధ్యానం 4 గంటలకు పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో సాయి కృష్ణ (19), దిలీప్ (55) అనే వారికి ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కాలిపాదం సగం మేరకు తెగిపోవడంతో అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రస్తుతం ఇద్దరూ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రమాదానికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం : చాంద్రాయణ గుట్ట ఏసీపీ సుధాకర్, మైలార్ దేవుపల్లి ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ కెమికల్ బ్లాస్టింగ్ విషయం గురించి సమాచారం అందింది . కాటేదాన్ ఎం ఎస్ ట్రేడర్స్ లో ఈ ప్రమాదం జరిగింది. వివరాలు సేకరిస్తున్నాం. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటలు, అదనపు ఆదాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలి

టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పటేల్

నీటి పొదుపు, పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని సమర్థంగా నిర్వహించే మార్గాలపై పరిశోధనా సంస్థలతో చర్చలు

రంగారెడ్డి జోన్ పరిధిలోని రైతులకు శాస్త్రీయ సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు ఆదేశాలు

రాజేంద్రనగర్, అక్టోబరు 27, (ప్రభాత ఉదయం) :

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో నీటి లభ్యతలో ఏర్పడే మార్పులను దృష్టిలో ఉంచుకుని, రైతులు బ్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు అదనపు ఆదాయ మార్గాలపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పాటిల్ సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడం, తక్కువ నీటి అవసరమయ్యే పంటలను ప్రోత్సహించడం, వ్యవసాయ విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ , డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ , తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలను సీఎండీ సందర్శించి, ఆయా సంస్థల ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలతో చర్చించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వ్యవ సాయ రంగంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రత్యా మ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, రైతులకు అదనపు ఆదాయాన్ని అందించే అవకాశాలపై అభిప్రాయాలను


రాజేంద్రనగర్ లోని జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ ను సందర్శించిన టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పాటిల్


శాస్త్రవేత్తలతో మాట్లాడుతున్న జితేష్ వి పాటిల్

పంచుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఐ ఓ ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె. మాథూర్, ఐ ఐ ఎం ఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్యామ్ ప్రసాద్, పౌల్ట్రీ ఇన్‌చార్జి డైరెక్టర్ ఎస్.ఎస్. పాల్, తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ శరత్ చంద్రలతో సీఎండీ వివిధ అంశాలపై చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడితే వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు శాస్త్రీయ మార్గదర్శకత్వం అందించాలని సీఎండీ సూచించారు. వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు ప్రత్యామ్నాయంగా నేల స్వభావం, స్థానిక వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి నూనెగింజలు, చిరుధాన్యాలు తదితర పంటల సాగు అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జొన్న, సజ్జ, రాగి, కొర్ర వంటి చిరుధాన్యాల సాగు పద్ధతులు, అనుకూలమైన విత్తన రకాలు, పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ నిపుణుల సహకారం తీసుకోవాలని సూచించారు. పంటల ఎంపికలో నీటి లభ్యతతో పాటు మార్కెట్ డిమాండ్, సాగు వ్యయం, రైతులకు లభించే ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే, పౌల్ట్రీ, పశుసంవర్ధక రంగాల ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశాలపై సంబంధిత నిపుణులతో చర్చించారు. పంటల వైవిధ్యీకరణతో పాటు అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయ వనరులను విస్తరించవచ్చని, నీటి వనరులపై ఒత్తిడిని తగ్గించే అవకాశాలుంటాయని పేర్కొన్నారు.

రంగారెడ్డి జోన్ రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశాలు

పరిశోధనా సంస్థల సందర్శనలో చర్చించిన అంశాలను రంగారెడ్డి జోన్ పరిధిలోని రైతులకు చేరవేయాలని సీఎండీ జితేశ్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ ఎల్. గోపయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రవి ప్రసాద్, డీ ఈ పి రత్నాకర్ రావు సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్లు రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, చిరుధాన్యాల సాగు, నీటి పొదుపు, వ్యవసాయ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఎర్ర బోడ, చైతన్య విలాస్ కాలనీలలో భూకంపం

ఐదు నుంచి 10 సెకండ్లు కంపించిన భూమి

భయాందోళనలలో ప్రజలు

రాజేంద్రనగర్, అక్టోబరు 27 (ప్రభాత ఉదయం) :

మంగళవారం ఉదయం 9:15 నిమిషాలకు నాలుగు నుంచి 10 సెకండ్ల పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్కిల్ ఎర్ర బోడ, చైతన్య విలాస్ కాలనీలలో భూకంపం సంభవించింది. భూకంపం వచ్చినప్పుడు శబ్దాలు రావడం తో ఎర్ర బోడ, చైతన్య విలాస్ కాలనీ వాసులు ఆందోళనకు గురయ్యారు. నేషనల్ సెస్మాలజీ సెంటర్ లో భూకంపం వచ్చినట్లు రికార్డు అయ్యింది : రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు నేషనల్ సెస్మాలజీ సెంటర్ లో మంగళవారం ఉదయం 9:15 నిమిషాలకు నాలుగు నుంచి 10 సెకండ్ల పాటు భూకంపం వచ్చినట్లు రికార్డు అయ్యిందని సమాచారం వచ్చిందని రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు తెలిపారు.



చైతన్య విలాస్ కాలనీ లో ఇండ్లలో నుంచి బయటకు వచ్చిన యువకులు



కైల రవీందర్ రెడ్డి, చైతన్య విలాస్ కాలనీ

భూమి కదిలినట్లు అనిపించింది : కైల రవీందర్ రెడ్డి, చైతన్య విలాస్ కాలనీ

మంగళ వారం ఉదయం శబ్దం వచ్చి భూమి కనిపించినట్లు అనిపించింది. దీంతో ఇంట్లో నుంచి బయటకు వచ్చి ఏమైందో అని పక్కవారితో అడిగాను. భూమి కంపించినట్లు చెప్పారు



యూ సీ డీ విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబరు 27 (ప్రభాత ఉదయం) :

నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని, మహిళా సంఘాల కు బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం కిస్మత్ పూర్ లోని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ (యూ సీ డీ) విభాగం అధికారులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, బ్యాంక్ లింకేజీ, మోడల్ మార్కెట్ల అభివృద్ధి, స్ట్రీట్ వెండింగ్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాగే వీధి వ్యాపారులకు అనుకూలంగా స్ట్రీట్ వెండింగ్ జోన్లను ఏర్పాటు చేసి, వారు సులభంగా వ్యాపారాలు నిర్వహించుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అర్హులైన వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందించి, వారి జీవనోపాధిని మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో యూసీడీ పీఓలు, సీఓలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 ఆఖరు గడువు

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి

ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలి

పాత ఓటర్లూ తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి

రాజేంద్రనగర్,అక్టోబర్27(ప్రభాత ఉదయం)



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డివిజ్ఞప్తి చేశారు. మంగళవారం గగన్ పహాడ్ బస్తీలోని ఆయన కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ డివిజన పట్టణ ప్రజలు,విద్యార్థులు,గ్రాడ్యుయేట్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.గతంలో ఎమ్మెల్సీ ఓటరుగా నమోదైనవారు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని భావించవద్దని ఆయన స్పష్టం చేశారు.అర్హులైన గ్రాడ్యుయేట్లు అవసరమైన పత్రాలు,డిగ్రీ సర్టిఫికెట్,ఓటరు గుర్తింపు కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలతో వచ్చి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకమని,రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శీలం తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.నిజాయితీగా, నిష్పక్షపాతంగా తమకు నచ్చిన సమర్థవంతమైన అభ్యర్థిని ఎన్నుకుని పెద్దల సభకు పంపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.అర్హులైన గ్రాడ్యుయేట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నవంబర్ 6వ తేదీలోగా ఓటరు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



యాసంగి ప్రణాళిక ఖరారు.. రెట్టింపైన మొక్కజొన్న

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్27(ప్రభాత ఉదయం):

జిల్లాలో యాసంగికి సంబంధించిన ప్రణాళికను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. ఇందులో వరి విస్తీర్ణం సుమారు లక్ష ఎకరాలకు తగ్గింది. మొక్క జొన్న రెట్టింపైంది. మిగతా ఆరుతడి పంటలు సైతం పెరిగాయి. ఎల్ నినో నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. కరీంనగర్ జిల్లా వరి సాగుకు ప్రసిద్ధి. ఎలాంటి పరిస్థితి ఎదురైనా రైతులు అటువైపే మొగ్గు చూపుతున్నారు. యాసంగిలో వరిసాగు చేయవద్దని ప్రభుత్వం ప్రకటించిది. ఈ నేపథ్యంలో వానకాలం పంటకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో విచిత్ర సంఘటనలు చోటుచేసుకున్నాయి. గతంలో మార్కెట్ కు వెళ్ళిన రైతులకు మద్దతు ధర దొరకడమే కష్టంగా ఉండేది. అందులోనూ తేమ శాతం పేరుతో మద్దతు ధరకు కత్తెర వేసేవారు.ఈ సారి అది 70 వేల 177 ఎకరాలకు పెరిగింది. గత సంవత్సరంతో పోలిస్తే 23 వేల 557 ఎకరాలు పెరుగుదల ఉంది.శనగలు గత సంవత్సరం కేవలం 66 ఎకరాలు మాత్రమే. ఈ ఏడాది అది 1444 ఎకరాలకు పెరిగింది. గత సంవత్సరం సాగులో లేని మినుములు తెరపైకి వచ్చాయి. ఈ ఏడాది 2188 ఎకరాల్లో వేస్తారని అంచనా . గత యాసంగిలో కేవలం 20 ఎకరాలకు పరిమితమైన పెసర పంట ఈ సారి 4578 ఎకరాలకు పెరిగింది. గత సంవత్సరం 17 ఎకరాలకు పరిమితమైన బబ్బర్లు 525 ఎకరాలకు పెరిగాయి. పల్లీలు 181 ఎకరాల నుంచి 6114 ఎకరాలకు పెరగనుంది. నువ్వులు కేవలం 26 ఎకరాల నుంచి 939 ఎకరాలకు పెరిగింది.పొద్దు తిరుగుడు గత సంవత్సరం 379 ఎకరాల్లో సాగు చేశారు. అది ఇప్పుడు 1339 ఎకరాలకు పెరుగుతుందని అంచనా. మొత్తంగా ఈ పంటలన్నీ కలిసి గత యాసంగి 3 లక్షల 20 వేల 257 ఎకరాల్లో వేసారు . ఈ సంవత్సరం 2 లక్షల 66 వేల 683 ఎకరాలకు తగ్గింది. ఈ తగ్గుదల వరి వల్లనే ఏర్పడింది. ఇవి కాకుండా కూరగాయలు పరిశీలిస్తే 564 ఎకరాల నుంచి 916 ఎకరాలకు పెరిగింది. ఆయిల్ పామ్ కూడా 97 ఎకరాల నుంచి 680 ఎకరాలకు పెరగనుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ అధికారులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించారు. అయినప్పటికీ రైతులు ఎటువైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

విద్యార్థులకు ఉచితంగా విద్యా విహారయాత్ర: 'జాయ్ స్కూల్' ఆదర్శం





పటాన్ చెరు, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం):

విద్యార్థుల అవగాహన కోసం ఉచితంగా జాయ్ స్కూల్ విద్యార్థుల కోసం అక్టోబర్ 21 నుంచి 25 వరకు విశాఖపట్నంలో విద్యా విహారయాత్రను విజయవంతంగా నిర్వహించింది. 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాల ద్వారా విజ్ఞానాన్ని అందించేందుకు చేపట్టిన ఈ యాత్రకు సంబంధించిన ప్రయాణం, వసతి తదితర ఖర్చులన్నింటినీ పాఠశాల యాజమాన్యమే భరించి, పూర్తిగా ఉచితంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కె. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనం కేవలం పుస్తకాలు, పరీక్షలకే పరిమితం కాకూడదని, ఆర్థిక కారణాలతో ఎవరూ విజ్ఞానావకాశాలను కోల్పోకూడదనే ఉద్దేశంతోనే పూర్తి ఉచితంగా ఈ యాత్రను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్వతంత్ర ఆలోచనా ధోరణి పెంపొందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ పర్యటన ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా దృక్పథం, పరస్పర సహకారం పెరిగాయని ప్రిన్సిపాల్ ఎస్. దాక్షాయణి పేర్కొంటూ ఉచిత విహారయాత్రకు సహకరించిన చైర్మన్ ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్లు ఓ. సతీష్ కుమార్, బి. స్మితా భోగరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులపై ఎలాంటి ఆర్థిక భారం మోపకుండా అద్భుతమైన అవకాశం కల్పించినందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.



బైక్‌ను ఢీకొన్న తుఫాన్ వాహనం.. ఇద్దరికి గాయాలు

జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం)

గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోనుపాడు గ్రామ శివారులో మంగవారం సాయంత్రం బైక్‌ను తుఫాన్ వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. గద్వాల మండలం గోనుపాడు గ్రామానికి చెందిన శ్రీహరి తన బైక్‌పై సంగాల రిజర్వాయర్ సమీపంలో గల వ్యవసాయ పొలానికి బయలుదేరాడు. మార్గమధ్యలో పార్చర్ల మిట్ట సమీపంలో ముందు వెళ్తున్న ఒక లారీని ఓవర్‌టేక్ చేస్తుండగా, రాయచూర్ నుండి గద్వాల వైపు వేగంగా వస్తున్న తుఫాన్ వాహనం బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి తుఫాన్ వాహనం అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. బైక్‌పై ఉన్న శ్రీహరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం పెబ్బేరు ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో తుఫాన్ డ్రైవర్ కూడా గాయపడటంతో అతడిని గద్వాల జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు





కబడ్డి టోర్నమెంట్ విజేత అమరచింత టీం

జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం):

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కేటిదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌లో అమరచింత కబడ్డీ టీం విజేతగా నిలిచింది. మంగళవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో వనపర్తి జిల్లా అమరచింత, కర్ణాటక రాష్ట్రం గుడేబల్లూరు టీమ్ లు తలపడగా అమరచింత టీం విజేతగా నిలిచింది. ట్రోఫీదాత వెంకటేష్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు ట్రోఫి అందజేశారు.మొదటి బహుమతి విజేత అమరచింత టీంకు రూ.10,016 నగదు రాయచూర్ జిల్లా పోగుల శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.రెండవ బహుమతి గుడేమల్లూరు గెలుపొందగా గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మయ్య రూ.5,016 నగదును అందజేశారు. మూడవ బహుమతి నందిన్నె టీం గెలుపొందగా గ్రామ సర్పంచ్ ఆంజనేయులు రూ.3,016 అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.





మద్యం సేవించి వాహనాలు నడిపిన నిందితులు..

మద్యం మత్తులో డ్రైవింగ్.. 17 మందికి జైలు శిక్ష!

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో న్యాయస్థానం కఠిన తీర్పు.. రూ.22,500 జరిమానా

శేరిలింగంపల్లి : అక్టోబర్ 27, (ప్రభాత ఉదయం)

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై విచారణ చేపట్టిన న్యాయస్థానం 17 మందికి జైలు శిక్ష విధించడంతో పాటు మొత్తం రూ.22,500 జరిమానా విధించింది. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందనేందుకు ఈ తీర్పు నిదర్శనంగా నిలిచింది. మేడ్చల్‌లోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి 7వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో మంగళవారం మొత్తం 24 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు విచారణకు వచ్చాయి. విచారణ అనంతరం న్యాయస్థానం అన్ని 24 కేసులను పరిష్కరించింది. వీరిలో 17 మందికి జైలు శిక్ష విధించింది. మరోవైపు, నిందితులందరికీ కలిపి రూ.22,500 జరిమానా విధించినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.


శిక్షల వివరాలు ఇలా..

జైలు శిక్షకు గురైన 17 మందిలో 11 మందికి రెండు రోజులు, నలుగురికి మూడు రోజులు, మరో ఇద్దరికి ఐదు రోజుల చొప్పున జైలు శిక్ష విధించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరగడమే కాకుండా, ఇతరుల ప్రాణాలకూ ముప్పు వాటిల్లుతుందని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను వినియోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

అనుమతి లేకుండా టపాసులు అమ్మితే చట్టపరమైన చర్యలు

ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ సీపీ వెల్లడి

శేరిలింగంపల్లి : అక్టోబర్ 27, (ప్రభాత ఉదయం)



సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్.

దీపావళి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తాత్కాలికంగా బాణసంచా (పటాకులు) విక్రయించాలనుకునే వ్యాపారులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. అనుమతి తీసుకోవాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం, ఆయా సంబంధిత జోన్ల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి అనుమతి పొందిన వారు మాత్రమే పటాకుల విక్రయాలు జరపాల్సి ఉంటుంది. నిబంధనలను ఉల్లంఘిస్తే ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. తాత్కాలిక లైసెన్స్ కోసం వ్యాపారులు కేవలం ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆసక్తి గలవారు cybpms.telangana.gov.in లేదా www.cyberabadpolice.gov.in అధికారిక వెబ్‌సైట్లను సందర్శించి దరఖాస్తులు సమర్పించవచ్చని వివరించారు. నవంబర్ 7లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. తేదీ దాటిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోరని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. వ్యాపారులందరూ చట్టానికి లోబడి ముందస్తుగా అనుమతులు పొంది తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.



ఖాజగూడ జంక్షన్ పనులు పరిశీలిస్తున్న సీపీ రమేష్ తోపాటు ఇతర అధికారులు..

ఖాజాగూడ జంక్షన్‌లో ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా పనులు చేపట్టాలి!

ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణాలపై సీపీ క్షేత్రస్థాయి సమీక్ష

శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు

శేరిలింగంపల్లి : అక్టోబర్ 27, (ప్రభాత ఉదయం)

రాయదుర్గం పరిధిలోని ఖాజాగూడ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనుల కారణంగా వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు కొనసాగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన.. ట్రాఫిక్ నిర్వహణ, పైప్‌లైన్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మార్పులు తదితర అంశాలపై పోలీస్, జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులతో కలసి సమీక్షించారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధించి పైప్‌లైన్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మార్పులు, ఇతర సాంకేతిక అంశాలను సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.రాయదుర్గం పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశాలపైనా సీపీ పరిశీలన జరిపారు. మణికొండలోని జీహెచ్ఎంసీ కమిటీ హాల్‌ను ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా ఎక్కడ ఏర్పాటు చేస్తే ప్రజలకు, పోలీసు సిబ్బందికి సౌకర్యవంతంగా ఉంటుందనే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించారు. అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ తాత్కాలిక ఏర్పాట్లను కూడా అవసరాలకు అనుగుణంగా చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ రవికుమార్, మాదాపూర్ ట్రాఫిక్ అదనపు డీసీపీ హనుమంతరావు, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్, లా అండ్ ఆర్డర్ ఏసీపీ శ్రీధర్, రాయదుర్గం ఎస్‌హెచ్ఓ భూపతి, ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ పవన్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.





రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

గజ్వేల్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో గౌరవ వేతన సాధన సభ

నూతన రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం

ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు , అక్టోబర్ 27(ప్రభాత ఉదయం):

పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని.. సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్ర రాజధాని లో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని పటాన్ చెరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి గౌరవ వేతన సాధన సభ, రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాదిమంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాగనీయమన్నారు. క్షేత్రస్థాయిలో రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీలర్ల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లక్ష మందితో కలిసి రాష్ట్ర రాజధానిలో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రేషన్ డీలర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, సంఘం ప్రతినిధులు, రేషన్ డీలర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం





కొత్తకోట మున్సిపల్ చైర్మన్ అరుణ శ్రీనివాస్

కొత్త కోట అక్టోబర్ 26(ప్రభాత ఉదయం)

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని కొత్తకోట మున్సిపల్ చైర్మన్ అరుణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారంకొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తకోట మున్సిపల్ చైర్మన్ అరుణ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లవి కృష్ణారెడ్డి లు ముఖ్యఅతిథిగా పాల్గొని రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కొత్తకోట కౌన్సిలర్ ఎన్. బోయజ్, కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేశి పెంటన్న యాదవ్, కొత్తకోట పట్టణ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధా రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు అజ్మత్ ఖాన్ సలీం ఖాన్,. రవీందర్ రెడ్డి, ఏం.సంజీవులు, భీమ చంద్రకాంత్, జి. మురళి, కరాటే నబి, సుభాష్ కోఆప్షన్ సభ్యులు తయ్యాబ్,హఫీస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. శ్రీనివాస్ రెడ్డి, సంద వెంకటేష్, యాదయ్య సాగర్, టైలర్ ఈశ్వర్, షిమ్మియాసున్, కర్ణ కుమార్ లు పాల్గొన్నారు



మల్లాపూర్ మండల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్ క్లబ్ నూతన కమిటీ

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్27(ప్రభాత ఉదయం):

మల్లాపూర్ మండల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం రోజున ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటి.శ్రీనివాస్ సమక్షంలో మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా,మల్లాపూర్ మండల ఐజేయూ అధ్యక్షుడిగా సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బద్దం రాంచందర్ రెడ్డి, కోశాధికారిగా సింగిరెడ్డి అశోక్, సంయుక్త కార్యదర్శిగా వాసం మధుకర్ను కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, జర్నలిస్టులకు హెల్త్ కార్డుల మంజూరు, ఇంటి స్థలాల కేటాయింపు వంటి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన మండల ఐజేయూ సభ్యులకు,జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా ఐజేయు ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర ఐజేయూ కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు లోక రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నిమిషకవి రాజేష్, బాశెట్టి.హరీష్,గౌరవ అధ్యక్షులు ర్యాగల్ల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడు, మాజీ అధ్యక్షుడు గుగ్గిల రాజ శేఖర్, సభ్యులు మిడిదోడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



4.82 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రభుత్వ విప్ విజయరమణారావు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్27(ప్రభాత ఉదయం):

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గల జూలపల్లి మండల కేంద్రం నుంచి కమ్మర్ఖాన్పేట గ్రామం వరకు రూ. 4.82 కోట్ల నిధులతో చేపట్టనున్న నూతన డబుల్ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూలపల్లి మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే మండల కేంద్రంలో రూ. 3 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రహరీగోడలు, మహిళా సంఘాలు, కుల సంఘాల భవనాల నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. జూలపల్లి నుంచి చొప్పదండి వరకు రూ. 5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలో రూ. 15 కోట్లతో జూలపల్లి మండల కేంద్రంలో బీటీ డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే జూలపల్లి నుంచి వెంకట్రావుపల్లి వరకు రూ. 32 కోట్లతో బీటీ డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, సింగిల్ విండో చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మద్దతు ధర కల్పించే విషయంలో రాజీపడకుండా పనిచేస్తాము

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్27(ప్రభాత ఉదయం)

రైతులకు సాగునీరు, మద్దతు ధర కల్పించే విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డిని ఒప్పించి పది రోజుల పాటు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించి రైతుల పంటలను కాపాడామని తెలిపారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల, తుర్కలమద్దికుంట గ్రామాలతో పాటు సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో మంగళవారం సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన దళారులు, తిరిగి ధరలు తగ్గించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాల ద్వారా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు క్వింటాలుకు రూ. 2,462 మద్దతు ధర అందుతుందని, విక్రయించిన 48 గంటల్లోనే నగదు రైతుల ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తోందని, దీంతో కలిపి క్వింటాలుకు రూ. 2,962 లభిస్తుందని వివరించారు. బయట మార్కెట్లో మెరుగైన ధర లభిస్తే అక్కడ విక్రయించుకోవచ్చని, రైతులకు తమ పంటను ఎక్కడ అమ్ముకోవాలన్న స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేసే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని, అవసరమైతే బాధ్యులను తొలగిస్తామని హెచ్చరించారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో కోసిన ధాన్యం తడవకుండా పాలిథిన్ కవర్లతో కప్పి భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. సూపర్ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. బావుల్లో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతులకు సాగునీరు, గిట్టుబాటు ధర అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని విజయరమణారావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పెద్దపల్లి, కనుకుల సింగిల్ విండో చైర్మన్లు, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావం.. యాసంగిలో వరి సాగు వద్దు!

రైతులకు మిడ్జిల్ మండల వ్యవసాయాధికారి సిద్ధార్థ

మిడ్జిల్, అక్టోబర్ 27,(ప్రభాత ఉదయం)



ఎల్నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొనే అవకాశం ఉండటంతో ప్రభుత్వం మిడ్జిల్ మండలాన్ని కరువు మండలంగా గుర్తించిన నేపథ్యంలో, 2026--27 యాసంగి సీజన్లో రైతులు వరి సాగు చేయవద్దని మండల వ్యవసాయాధికారి సిద్ధార్థ సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు, సాగునీటి కొరత కారణంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.రిజర్వాయర్లలో నీటి లభ్యత తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే పరిస్థితుల వల్ల వరి పంటకు అవసరమైన నీటిని అందించడం కష్టమవుతుందని తెలిపారు. ముఖ్యంగా వరి పొట్ట దశలో నీటి అవసరం అధికంగా ఉంటుందని, ఆ సమయంలో నీరు అందకపోతే పంట ఎండిపోయి రైతులు పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో పండే స్వల్పకాలిక ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఆరుతడి పంటలు సాగు చేయడానికి కూడా అనుకూల పరిస్థితులు లేనప్పుడు భూమిని బీడుగా ఉంచుకోవడం మంచిదని పేర్కొన్నారు. నీటి లభ్యతను ముందుగా అంచనా వేయకుండా వరి సాగు చేసి అప్పులపాలు కావద్దని, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయాధికారి సిద్ధార్థ రైతులకు విజ్ఞప్తి చేశారు.



యువ ఆపదమిత్ర బృందాలకు కీట్లు అందిస్తున్న కమాండెంట్ శివ ప్రసాద్ రెడ్డి..

విపత్తు వేళ ఆపద్బాంధవులుగా యువత!

68 మంది కళాశాల విద్యార్థులకు 'యువ ఆపదమిత్ర' శిక్షణ ప్రారంభం

వారం రోజుల పాటు ప్రథమ చికిత్స, శోధన, రక్షణ రెస్క్యూ పరికరాల వినియోగంపై శిక్షణ

శేరిలింగంపల్లి : అక్టోబర్ 27, (ప్రభాత ఉదయం)

ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు, భవనాల కూల్చివేతలు, రోడ్డు ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులను ఆదుకునేందుకు యువతను సన్నద్ధం చేసే లక్ష్యంతో 'యువ ఆపదమిత్ర' శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కొండాపూర్లోని 8వ బెటాలియన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ లో రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్ డీఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో మెదక్, నర్సాపూర్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాలకు చెందిన 68 మంది కళాశాల విద్యార్థులకు వారం రోజుల పాటు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు తక్షణ సాయం అందించడంలో శిక్షణ పొందిన యువత కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స, శోధన తోపాటు రక్షణ చర్యలు, రెస్క్యూ పరికరాల వినియోగంపై సిబ్బంది విద్యార్థులకు సైద్ధాంతిక అవగాహనతో పాటు ప్రాయోగిక శిక్షణ అందిస్తారని తెలిపారు. యువతలో సేవాభావం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. అత్యవసర సమయాల్లో శిక్షణ పొందిన యువత పోలీస్ లకు ఎస్ డిఆర్ ఎఫ్ బృందాలు సహాయకులుగా నిలిచి, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ప్రాథమిక సహాయక చర్యల్లో పాల్గొనడం వంటి సేవలు అందించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణకు హాజరైన విద్యార్థులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఎం. జయరాజు, ఎస్ డీఆర్ ఎఫ్ వింగ్ అసిస్టెంట్ కమాండెంట్ డి. సత్యనారాయణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ 'అండ'తో ఉపాధికి 'గండి'!

అక్రమార్కుడికి వత్తాసు... నిలదీస్తున్న గువ్వలదిన్నె జనం!

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (ప్రభాత ఉదయం)



కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో ఉపాధి హామీ పథకం అక్రమార్కులకు అడ్డాగా మారింది. కష్టపడి పనిచేసే కూలీల పొట్టగొడుతూ అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నా, స్థానిక నాయకులు ఆయనకు కవచంలా నిలబడటం గ్రామంలో తీవ్ర దుమారం రేపుతోంది.

నామమాత్రపు విచారణ.. తూ తూ మంత్రం..గా మెమోలు!

ఫీల్ట్ అసిస్టెంట్ అక్రమాలు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఎంపీడీఓ రమణరావుకు ఫిర్యాదు చేయడంతో, ఎంపీడీఓ మరియు ఎంపీఓ రామన్ గౌడ్ క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. విచారణ అనంతరం జారీ చేసిన మెమోలు మాత్రం "కంటితుడుపు చర్య"గా మిగిలిపోయాయి. ఉపాధి హామీలో లక్ష రూపాయల నిధులు దారిమళ్లిన చోట కేవలం ఒక మెమోతో సరిపెట్టడం వెనుక అధికారులపై ఉన్న ఒత్తిడి ఏమిటి? అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపై వేటు చర్యలు తీసుకోకుండా ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

బెదిరింపులు... రాజకీయ ఒత్తిళ్లు!

ఒకవైపు కూలీల కష్టాన్ని దోచుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, గ్రామానికి చెందిన కొందరు రాజకీయ నాయకులు ఫిర్యాదు చేసిన గ్రామస్తులపై ఒత్తిడి తేవడం సిగ్గుచేటు. "ఫిర్యాదు వెనక్కి తీసుకోండి" అంటూ బెదిరింపులకు దిగడం వెనుక ఉన్న స్వార్థ రాజకీయ ప్రయోజనాలేంటి? అక్రమార్కుడి వద్ద లబ్ధి పొంది నాయకులు ఆయనకు వత్తాసు పలుకుతున్నారా? అని మండల ప్రజలు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు.

మహబూబ్నగర్లో రేపు (28) జాబ్ మేళా

18 నుంచి 30 ఏళ్ల అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు

ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ ఉత్తీర్ణులకు అవకాశం

మహబూబ్నగర్, అక్టోబర్ 27(ప్రభాత ఉదయం)



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో మహబూబ్నగర్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 28న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మైత్రి ప్రియ తెలిపారు. ఉదయం 10:30 గంటలకు ఈ జాబ్ మేళా ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు.ఈ జాబ్ మేళాలో పదో తరగతి , ఇంటర్మీడియట్, డిగ్రీ, ఫార్మసీ (బి.డి.యం) ఉత్తీర్ణులైన 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అర్హత కలిగిన ఆసక్తిగల అభ్యర్థులు మహబూబ్నగర్లోని పిల్లలమర్రి రోడ్డులో ఉన్న జిల్లా ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ కార్యాలయానికి ఈ నెల 28న ఉదయం 10:30 గంటలకు చేరుకోవాలని కోరారు. ఉద్యోగ అవకాశాల గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి 89193 80410 నంబర్ను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి మైత్రి ప్రియ సూచించారు.నిరుద్యోగ యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఇలాంటి జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608